ఉద్యోగికి క్లీన్ చిట్ ఇవ్వడంపై అనుమానాలు

రామవరం, జనవరి 10: పారదర్శకతకు మారుపేరుగా ఉన్న సింగరేణి సంస్థలో పలు కుబడి ఉంటే తప్పులు కూడా ఒప్పుగా మారుస్తారా.. అనే చందంగా వ్యవహరిస్తున్నారంటూ కార్మికులు ఆరోపిస్తున్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే- 5 ఇంక్లైన్ మైన్ పరిధిలోని పంప్ హౌస్ వద్ద ఆదివారం సెకండ్ షిఫ్టులో ఓ ఉద్యోగి మద్యం తాగి విధులు నిర్వహించాడంటూ, సంస్థ ఆస్తులను పరిరక్షించే ఎస్ఎండ్పీసీ విభాగం సిబ్బంది నివేదిక ఇవ్వడం, మైన్ అధికారులు, బ్రీత్ ఎన్లైజర్తో అనుభవం లేని అధికారి పర్యవేక్షణ లేకుండా అంబులెన్స్ డ్రైవర్తో రీడింగ్ చేయించడం, ఆ ఉద్యోగికి క్లీన్చిట్ ఇవ్వడంపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఆ ఉద్యోగి నిజంగా మద్యం తాగి ఉండకుండా ఉండి ఉంటే మ్యాన్ వే క్లర్క్ వద్ద విధులకు హాజరైనప్పుడు ఇన్ మస్టర్ పడినట్లు, విధులు ముగించుకొని వెళ్లేటప్పుడు పడే అవుట్ మస్టర్ వద్ద ఎందుకు లేదని ప్రశ్నిస్తున్నారు. ఆ ఉద్యోగిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై పీవీకే-5 ఇంక్లైన్ గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ను వివరణగా కోరగా.. సదరు ఉద్యోగికి ఆ రోజు మేన్ వేలో అవుట్ మస్టర్ పడినట్లు చెప్పారు.

సీఎంని కలిసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరుటౌన్, జనవరి 10: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

చంద్రుగొండ: రేడియం స్టిక్కర్లపై అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్

టేకులపల్లి: స్టిక్కర్ ఏర్పాటు చేయిస్తున్న సీఐ ఇంద్రసేనా రెడ్డి, ఎస్సై రమణారెడ్డి

అన్నపురెడ్డిపల్లి/చంద్రుగొండ/టేకులపల్లి/కరకగూడెం/అశ్వాపురం, జనవరి 10: ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జూలూరుపాడు సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ట్రాక్టర్ డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాక్టర్లకు తప్పనిసరిగా రేడియం స్టిక్కరింగ్లు ఉండాలన్నారు. ఎస్సై షాహినా పాల్గొన్నారు.

చంద్రుగొండలో: ట్రాక్టర్ల ట్రక్కులకు రేడియం స్టిక్కర్లు వేయించుకోవాలని సీఐ శ్రీనివాస్ అన్నారు. ప్రస్తుత శీతాకాలంలో మంచుకురిసే సమయంలో రేడియం స్టిక్కర్లు లేకపోతే ట్రాక్టర్ల ట్రక్కులు తగిలి పలు చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టడానికి రేడియం స్టిక్కర్లు అంటించాలన్నారు. ఎస్సై మాచినేని రవి పాల్గొన్నారు.

టేకులపల్లిలో: రోడ్డు ప్రమాదాలు నివారణకు ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లను పంపిణీ చేస్తున్నట్లు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్లో మండల ట్రాక్టర్ల ఓనర్లతో ఆయన మాట్లాడారు. సీఐ, ఎస్సై రమణారెడ్డి పాల్గొన్నారు.

కరకగూడెంలో: రహదారి భద్రతా నియమాలపై వాహనదారులకు స్సై రాజారాం అవగాహన కల్పించారు.

అశ్వాపురంలో: స్థానిక బస్టాండ్ ఆవరణలో ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లను ఎస్సై సురేశ్ వేయించారు.

హోరాహోరీగా కేటీపీఎస్ క్రీడాపోటీలు

తలపడుతున్న క్రీడాకారులు

పాల్వంచ, జనవరి 10: పాల్వంచలోని కేటీపీఎస్ విద్యుత్ కళాభారతి క్రీడా మైదానంలో జరుగుతున్న టీఎస్జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్స్ క్రీడా పోటీలు బుధవారం మూడోరోజుకు చేరుకున్నాయి. పోటీల్లో జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఫుట్బాల్, బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో కేటీపీఎస్ 5, 6 దశల జట్టు విద్యుత్ సౌధ జట్టుపై విజయం సాధించింది. కేటీపీఎస్ ఏడో దశ జట్టు బీటీపీఎస్ జట్టుతో తలపడి విజయాన్ని కైవసం చేసుకున్నది. కేటీపీపీతో పులిచింతల జట్టు తలపడగా కేటీపీపీ జట్టు గెలిచింది. బీటీపీఎస్తో ఆర్టీఎస్ తలపడగా బీటీపీఎస్ విజయం సాధించింది. విద్యుత్ సౌధతో నాగార్జున్సాగర్కు జరిగిన పోటీలో విద్యుత్ సౌధ జట్టు, ఆర్టీఎస్తో జరిగిన పోటీలో కేటీపీపీ జట్టు విజయం సాధించింది. బాల్బ్యాడ్మింటన్లో జూరాలపై కేటీపీఎస్ ఏడో దశ జట్టు, బీటీపీఎస్పై కేటీపీపీ జట్టు, శ్రీశైలం జట్టుపై కేటీపీఎస్ 5,6 దశల జట్లు విజయం సాధించాయి. పోచంపాడు జట్టుపై కేటీపీపీ జట్టు గెలిచింది. పోటీలను సీతాలు వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ ఆఫీసర్ లోహిత్ ఆనంద్, జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో ఖమ్మం జట్టు విజయకేతనం

వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచిన ఖమ్మం జట్టు

అశ్వారావుపేట, జనవరి 10: మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి విద్యుత్ ఉద్యోగుల వాలీబాల్ పోటీల్లో ఖమ్మం జిల్లా జట్టు విజయకేతనం ఎగురవేసింది. వరుసగా మూడో ఏడాది విజేతగా నిలిచి హ్యాట్రిక్ సాధించింది. బుధవారం జరిగిన ఫైనల్స్లో మహబూబ్నగర్ జట్టుతో తలపడిన ఖమ్మం టీమ్ ప్రథమ స్థానంలో నిలిచింది. ట్రోఫీని మహబూబ్నగర్ జిల్లా డిస్కం ఎస్ఈ శ్రీ రామమూర్తి అందజేశారు.

వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

దమ్మపేట రూరల్, జనవరి 10 : నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం ప్రారంభించారు. మండలంలో గుర్వాయిగూడెంలోని గిరిజన నాయకుడు కీసరి రాంబాబు మెమోరియల్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు పోటీలు జరగనున్నాయి. కార్యక్రమంలో జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన బేతంపూడి ఉర్సు ఉత్సవాలు

టేకులపల్లి, జనవరి 10: మూడు రోజులుగా నిర్వహిస్తున్న బేతంపూడి బీహరి బాబా దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. బేతంపూడి పరిధిలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా భక్తులు వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మూడో రోజు దర్గాలో వస్త్రాలను, పువ్వులను దర్గా కమిటీ సభ్యులు, మత పెద్దలు ఆధ్వర్యంలో నీటిలో నిమజ్జనం చేశారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ కథగా 'ఆరోగ్యం'

నాగదినేశ్

దమ్మపేట రూరల్, జనవరి 10 : రాష్ట్రస్థాయిలో బాల సాహిత్య పీఠం - 2022కు గాను నిర్వహించిన బాలల కథల పోటీల్లో 'ఆరోగ్యం' అనే కథ నిలిచింది. ఈ కథను మండలంలోని నాగుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో 8వ తరగతి చదువుతున్న చాపా నాగదినేశ్ రచించినట్లు పాఠశాల హెచ్ఎం బజ్జూరి సరళ తెలిపారు. నాగదినేశ్ను హెచ్ఎం సరళ, సునంద, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించి జ్ఞాపిక అందజేశారు.

ప్రజాసమస్యలను పరిష్కరిస్తా: ఎమ్మెల్యే కూనంనేని

పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ రూరల్, జనవరి 10: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం ఆయన సంగం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం నుంచి అందే నిధులతో పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపడతానన్నారు. త్వరలో నియోజకవర్గ పరిధిలోని సర్పంచ్లు, సంబంధిత అధికారులతో పాల్వంచలో సమావేశం నిర్వహిస్తానన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ నెల 19, 20 తేదీల్లో 'బాలోత్సవ్'

కొత్తగూడెం టౌన్, జనవరి 10: పిల్లల్లో పఠనాసక్తిని పెంచేందుకు, రచనా సామర్థ్యాలను పెంపొందించేందుకు కొత్తగూడెంలో ఈ నెల 19, 20 తేదీల్లో బాలోత్సవ్ చిల్డ్రన్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో బాలోత్సవ్ నిర్వహిస్తున్నట్లు బుధవారం వేడుకల కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

మోరంపల్లిబంజర్లో ముగ్గుల పోటీలు

బూర్గంపహాడ్, జనవరి 10 : మండల పరిధిలోని మోరంపల్లిబంజర గ్రామంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. 50 మంది మహిళలు పాల్గొని అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. విజేతలకు ఎంపీడీవో వివేక్రామ్, సర్పంచ్ దివ్యశ్రీ చేతులమీదుగా బహుమతులు అందించారు. పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి భవానీ, వార్డుసభ్యులు శెనగ మల్లేశ్వరరావు, కైపు సుబ్బిరామిరెడ్డి, తాతి రెడ్డి వెంకటరెడ్డి, శెనగ రాంబాబు పాల్గొన్నారు.

తపాలా సేవలకు అత్యంత ప్రాధాన్యం

అశ్వారావుపేట, జనవరి 10: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తపాలాశాఖ అందిస్తున్న సేవలకు అత్యంత ప్రాధాన్యత ఉందని పాల్వంచ ఎస్డీఐపీ రమేశ్ నాయక్ స్పష్టం చేశారు. స్థానిక సబ్ పోస్టాఫీస్ వద్ద బుధవారం జీడీఎస్ల సమావేశంలో మాట్లాడారు. పీఏ ఉదయ్ సాయి కుమార్ పాల్గొన్నారు.

ఐటీసీ పైపులైన్ పనుల అడ్డగింత

సారపాక, జనవరి 10 : సారపాక ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారానికి వెళ్లే పైపులైను నిర్మాణ పనులను రైతులు అడ్డుకున్న ఘటన మండల పరిధిలోని ఇరవెండిలో బుధవారం చోటుచేసుకున్నది. వివరాల్లోకెళ్తే.. జీవనాధారంగా ఉన్న భూముల్లో అక్రమంగా పైపులైను వేయడం సమంజసం కాదని, నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు చేపట్టాలని ఇరవెండి రైతులు కోరారు. రెండ్రోజుల్లో న్యాయం చేస్తామని అధికారులు చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

నిశిత పరిశీలనతోనే నైపుణ్యం పెంపు

అశ్వారావుపేట, జనవరి 10 : వృత్తి నైపుణ్యం నిశిత పరిశీలనతోనే పెంపొందించుకోవచ్చని ఆయిల్ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ ఆకుల బాలకృష్ణ విద్యార్థులకు సూచించారు. పామాయిల్ ఫ్యాక్టరీలో మెకానిక్ పనులను ఆయన వివరించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన మదర్ థెరిస్సా కళాశాల విద్యార్థులు బుధవారం నైపుణ్య శిక్షణ పొందారు. బాలకృష్ణ పలు సూచనలు చేశారు. అనంతరం ఫ్యాక్టరీలో వెల్డింగ్, ఫ్యాక్టరీ పనుల్లో కార్మికులతో కలిసి విద్యార్థులు పాల్గొన్నారు.

హక్కుల కోసం ఆదివాసీ యాత్ర

గుండాల, జనవరి 10 : ఆదివాసీ తెగల హక్కులు, చట్టాల అమలు కోసం ఆదివాసీ జన చైతన్య యాత్రను నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ సమన్వయకర్త చుంచు రామకృష్ణ తెలిపారు. బుధవారం గుండాల మండలంలో యాత్ర నిర్వహించారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd., Kothagudem Branch Rep.by its Branch it is stated that **P.Sri Durga Bhavani,** W/o. Satya Prasad, aged : 29 years, Occ: Self-Employed, R/o. H.No. 4-5-20, Gajularajam Basthi, Kothagudem town and mandal, Bhadradri Kothgudem district, is creating mortgage against his property shown below as surety for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 7 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

AC Sheet roofed House in a plinth area of 500 Sq.feet in the house site of an extent of 173.9 Sq.yards in Sy.No. 143 bearing H.No. 4-5-20, Gajularajam basthi, Kothagudem Town, mandal and Municipality, Bhadradri Kothagudem district bounded by : **North :** CC Road, **West** : Mahaboob, **East** : Ganesh Mandapam, **West** : P.Ashok

P. GANESH BABU
ADVOCATE, KOTHAGUDEM
Cell: 9849246278
Kothagudem
Dt: 09-01-2024

ప్రకటన

ఇందుమూలముగా నాకాయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **భద్రాచలం బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యాచన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఆది నాగరాజు,** S/o : **ఆది కృష్ణార్జునరావు, వయస్సు** : 28 సం॥లు, **వృత్తి** : ప్రవేటు ఉద్యోగి, **నివాసం** : ఇ.నెం. 4-5-37, నవభారత్ ఏరియా, పాల్వంచ పట్టణం, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్ ఖమ్మం, సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ ఏరియాలో చేరిన, పాల్వంచ రెవిన్యూ గ్రామము యందు మేమీకు విక్రయించిన సర్వే నెం. 129/ఆ మరియు దస్తావేజు నెం. 1548/2012 ప్రకారము సర్వే నెం. 129, ప్రస్తుత ఆదంగలు / పహాణీ కాపీ దాఖలా సర్వే నెం. 129/ఆ/2 మింజూమలే ఖాళీ నివేశన స్థల ప్లాటు నెం. 41 గల దానికి కొలతలు పొడవు 50'.0'' అడుగుల వెడల్పు 40'.0'' అడుగుల మొత్తం వైశాల్యం 222.22 చదరపు గజములు / 185.80 చదరపు మీటర్లు, **డాక్యుమెంట్ నెం. 2257/2018** గల స్థిరాస్తికి సరిహద్దులు : **తూర్పు:** 30'.0'' అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర** : ప్లాటు నెం. 48, **ఉత్తరం** : ప్లాటు నెం. 42, **దక్షిణం** : ప్లాటు నెం. 40.

పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

JOBS

★ **నిరుద్యోగులకు ఉపాధి** అవకాశం ప్రముఖ సంస్థ నందు అభ్యర్థులు కావలెను. ఏరియా ఇంచార్జ్, ఏరియా మేనేజర్ మండల కో-ఆర్డినేటర్, జీతం 15 వేల నుండి 30 వేల వరకు. సెల్ : 9963483482, 9642559255

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముగ్గురిపై కేసు

అశ్వారావుపేట, జనవరి 10: దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని జమ్మిగూడెం గ్రామానికి చెందిన పెన్నాడ రామకృష్ణ(దత్తపుత్రుడు)కు, అదే గ్రామానికి చెందిన మరొ కొందరికి సర్వే నెంబర్ 14,15/1, 16/ఇలో గల వ్యవసాయ భూమికి కొన్నేళ్లుగా వివాదం తల్లెత్తుతుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 5వ తేదీన భూమిలోకి రామకృష్ణపై శింగులూరి బాలకృష్ణ, శింగులూరి నాగేశ్వరావు, ఆళ్ల వెంకటేశ్వరావు దాడి చేసి గాయపరిచారు. ప్రభుత్వ వైద్యశాలలో రామకృష్ణ చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

కిష్టారంపాడులో వైద్య శిబిరం

చర్ల, జనవరి 10 : మండలంలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మారుమూల అటవీగ్రామం కిష్టారంపాడులో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ దివ్యనయన ఆదివాసీలకు వైద్యపరీక్షలు చేశారు. చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేశారు. డీపీఎంవో చింతా వెంకటసత్యనారాయణ, ఎంఎల్హెచ్పీ పదీప్తిమౌనిక తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బూర్గంపహాడ్, జనవరి 10 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ తిరుమలాచారి బుధవారం తెలిపారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆన్లైన్ వేగవంతం

చంద్రుగొండ, జనవరి 10: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ పక్రియ వేగవంతంగా కొనసాగుతుందని కొత్తగూడెం ఆర్డీవో శిరీష అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పక్రియను ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. కంప్యూటర్ ఆపరేటర్లకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఆమె వెంట ఎంపీడీవో రేవతి, తహసీల్దార్ సాజియాసుల్తానా, ఆర్ఐ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

అశ్వారావుపేట, జనవరి 10 : త్వరలో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రులు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ పి.రాంబాబు సూచించారు. 2020 నవంబర్, 1వ తేదీ నాటికి ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన పట్టభద్రులు ఓటు నమోదుకు అర్హులని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ వి.కృష్ణ ప్రసాద్, నయాబ్ తహసీల్దార్ సీహెచ్వీ రామకృష్ణ, వి.లావణ్య, ప్రభాకర్, రాజకీయ పార్టీల నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ, జి.రామకృష్ణ, తగరం జగన్నాధం, చిప్పనపల్లి శ్రీనివాసరావు, గంధం ఆనంద్, రాకేశ్ పాల్గొన్నారు.

ఆదాయ వ్యయాలను సకాలంలో సమర్పించాలి

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 10 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఆదాయ వ్యయాల నివేదికలు సమర్పించడంలో ప్రధాన భూమిక పోషించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. జిల్లాకేంద్రంలోని ఐడీవోసీలో బుధవారం ఆదాయ పన్నుల శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పన్ను మినహాయింపు కోసం ప్రతి ఉద్యోగి మూడు నెలలకు ఒకసారి టీడీఎస్ చేయించాలన్నారు. టీడీఎస్ చేయించక పోతే ఫైల్స్ పెండింగ్లో ఉంటాయన్నారు. ఆదాయ పన్నును కంట్రాక్టర్కు చెల్లింపు చేసిన ఆధార్ పాన్కార్డులను అనుసంధానం చేయాలన్నారు. ఆధార్ అనుసంధానం కాకపోతే టీడీఎస్ 20 శాతం చెల్లించాల్సివస్తుంన్నారు. అనుసంధానమైతే 2 శాతం చెల్లిస్తే సరిపోతుందన్నారు. సమావేశంలో డీఆర్వో రవీంద్రనాద్,ఆదాయ పన్నులశాఖ అధికారి సునీల్కుమార్ మిశ్రా, మాధవి పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల గోడౌన్ ప్రారంభం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 10: పాత కొత్తగూడెంలోని ఆనందఖని జడ్పీహెచ్ఎస్లో ఏర్పాటు చేసిన పాఠ్యపుస్తకాల విక్రయ కార్యాలయ గోడౌన్ను బుధవారం డీఈవో వెంకటేశ్వరచారి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ సతీశ్కుమార్, బుక్స్ గోడౌన్ ఇన్చార్జి ఎస్డీ రవిప్రతాప్, హెచ్ఎం జి.లక్ష్మి పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

సారపాక, జనవరి 10 : మండలంలో రేషన్ దుకాణాలను డీఎస్వో రుక్మిణీదేవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చౌకదుకాణాలను సమయం ప్రకారం తెరిచి కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయాలని, బియ్యం పంపిణీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డీలర్లు చూడాలన్నారు. మండల పరిధిలోని పినపాక పట్టీనగర్, ఉప్పుసాక, లక్ష్మీపురం గ్రామాల్లో రైస్ మిల్లులు, పెట్రోల్బంకులను పరిశీలించారు. డీఎస్వోతోపాటు ఎన్ఫోర్స్మెంట్ డీటీ కె.వెంకటేశ్వర్లు, చౌకదుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

అహోబిల మఠంలో ధనుర్మాసోత్సవాలు

భద్రాచలం, జనవరి 10 : భద్రాచలం పట్టణంలోని అహోబిల మఠంలో నృసింహస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఆండాళ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుప్పావై పాశురాలను పఠించారు. ఆలయ అర్చకుడు కృష్ణచైతన్య మాట్లాడుతూ 30 రోజులు రోజుకో పాశురాన్ని పఠించడం జరుగుతుందని చెప్పారు. ఈ నెల 12న కూడారై ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దమ్మపేట రూరల్, జనవరి 10 : నాగుపల్లిలో వేంచేసియున్న లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో లక్ష్మీనారాయణుడికి బుధవారం వైభవంగా దీపోత్సవం నిర్వహించారు. దనుర్మాసంలో ప్రాధాన్యమున్న ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

ఘనంగా రామయ్య నిత్య కల్యాణం

భద్రాచలం, జనవరి 10 : భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం సీతారాములకు నిత్య కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణ దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శిగా మధుసూదన్రావు

కొత్తగూడెం అర్బన్, జనవరి 10: మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శిగా కొత్తగూడేనికి సబ్బారపు మధుసూదన్రావు (చిన్ని) నియమితులయ్యారు. బుధవారం మాలమహానాడు జాతీయ కార్యవర్గం నుంచి నియామక పత్రం అందుకున్నారు.

క్రీడాసామగ్రి సరఫరాకు టెండర్ల ఆహ్వానం

భద్రాచలం, జనవరి 10: గిరిజన సంక్షేమ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాలకు కావాల్సిన ఆట వస్తువులు, క్రీడా సామగ్రి సరఫరా కోసం సీల్డ్ టెండర్లు, షార్ట్ టెండర్లు కోరుతున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. షార్ట్ టెండర్ నందు పాన్కార్డు, టిన్ కార్డు నెంబర్లు, బ్యాంక్ ఖాతా కలిగి జిల్లాకు చెందిన వారు మాత్రమే టెండర్లలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన టెండర్దారులు ట్రైబల్ వెల్ఫేర్ డీడీ కార్యాలయంలో ఈ నెల 11 నుంచి 18వ తేదీ సాయంత్రం 3గంటల వరకు టెండర్ షెడ్యూల్ పొందవచ్చని తెలిపారు. 19న ఉదయం 11 గంటలకు టెండర్లు తెరిచి నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు.

ఈజీఎస్ పనుల్లో అవకతవకలపై చర్యలు

పినపాక, జనవరి 10: ఉపాధిహామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని అడిషనల్ డీఆర్డీవో రవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన 14వ విడత ఉపాధిహామీ పనుల ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పనులను గ్రామాల్లోని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీపీ గుమ్మడి గాంధీ, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్ఆర్పీ సుశీల, ఏపీవో వీరభద్రస్వామి పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన

చుంచుపల్లి, జనవరి 10: చుంచుపల్లి డీఆర్డీవో కార్యాలయంలో బుధవారం ప్రజ్వల స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన కార్యక్రమం జరిగింది. సీడీపీవో స్వర్ణలత లెనీనా ఐసీడీఎస్ సిబ్బందికి మానవ రవాణాపై అవగాహన కల్పించారు. ప్రజ్వల సంస్థ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోవాలి

మణుగూరు టౌన్, జనవరి 10 : వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ప్రతిఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి బుధవారం తెలిపారు